quicktodaynews.com

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

క్విక్ టుడే తెలుగు దినపత్రిక www.quicktodaynews.com

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 283 | మంగళవారం 9 జూలై 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## యుద్ధప్రాతిపదికన

# స్కిల్ వర్సిటీ



### అసెంబ్లీ సమావేశాలకు ముందే ఏర్పాటు

### ఐఎస్‌బి తరహాలో బోర్డు ఏర్పాటుకు చర్యలు

### విద్యారంగ, పారిశ్రామిక ప్రముఖులలకు సూచన

### ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్, జూలై8, (క్విక్ టుడే) :** రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరగాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాలకు ముందే జులై 23 లోపు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని పరిశ్రమల శాఖ, విద్యా శాఖ అధికారులతో పాటు పారిశ్రామిక రంగ ప్రముఖులకు సీఎం సూచించారు. వాటిని పరిశీలించి ఇరవై నాలుగు గంటల్లో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు. వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక ప్రముఖులతో ముఖ్యమంత్రి సోమవారం మధ్యాహ్నం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవెలప్మెంట్ పై సమావేశమయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులతో పాటు ప్రముఖుల అభిప్రాయాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అటు ఐటీ కంపెనీలతో పాటు ఇటు పరిశ్రమలన్నింటికీ అందుబాటులో ఉన్నందున ఈ సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఐ.ఎస్.బీ తరహాలో ఒక బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చర్చ జరిగింది. అప్పటివరకు ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ యూనివర్సిటీలో ఏమేం కోర్సులుండాలి, ఎలాంటి పాఠ్యాంశాలు ఉండాలి.. పరిశ్రమల అవసరాలు తెలుసుకొని, వాటికి అనుగుణంగా యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండేందుకు ఏయే నైపుణ్యాలపై కోర్సులు నిర్వహించాలనేది ముందుగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. అధునాతన పరిజ్ఞానం అందించేలా ఈ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనేది తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో, కరిక్యులమ్, కోర్సులకు సంబంధించి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించాలని చెప్పారు. ÷ుర్ణీత గడువు పెట్టుకొని ప్రతిపాదనలు రూపొందించాలని, కేవలం 15 రోజుల వ్యవధి ఉన్నందున ప్రతీ అయిదు రోజులకోసారి సమావేశం కావాలని సీఎం వారికి దిశా నిర్దేశర చేశారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలా.. ప్రభుత్వమే ఈ బాధ్యతలను చేపట్టాలా... మరేదైనా విధానం

మిగతా 2లో..

## మోదీకి రష్యా

# ఘన స్వాగతం

### ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలకు మోడీ యత్నం



**మాస్కో,జూలై8:** ప్రధాని మోదీ రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం రష్యాకి చేరుకున్నారు. రష్యా రాజధాని మాస్కోలో ప్రధాని విమానం ల్యాండ్ కాగానే అక్కడి అధికారులు మోదీకి రెడ్ కార్పెట్ వేసి సాదర స్వాగతం తెలిపారు. దాండియా, గర్బా నృత్యాలతో రష్యా అధికారులు ఆయనకు స్వాగతం చెప్పారు. మోదీ కోసం, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇవాళ రాత్రి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ పర్యట నలో భారత్, రష్యాల మధ్య పలు ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది. రష్యా ఐదవ తరం ÷ుటైర్ జెట్ సుఖోయ్ 57కు సంబంధించి ఇద్దరు నేతలు చర్చించ నున్నారు. యాంటీ ట్యాంక్ షెల్స్‌ను తయారు చేయడంపై ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది. ప్రధాని మోదీ రష్యా పర్యటనలో రక్షణ, చమురు రంగాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నారు.ద్వైపాక్షిక సదస్సు పేరుతో మోదీ-పుతిన్ భేటీ జరుగుతున్నప్పటికీ.. ఈ సమావేశం ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా ఉండే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షు డు జో బైడెన్ నుండి చైనా అధ్యక్షుడు

మిగతా 2లో..

## షెడ్యూల్ ప్రకారమే

# డీఎస్సీ పరీక్షలు

**హైదరాబాద్, జూలై8, (క్విక్ టుడే) :** తెలంగాణలో డీఎస్సీ పరీక్షలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈ నెల 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు ఉంటాయని పేర్కొంది. ఇటీవలే టెట్ ఫలితాలు విడుదలయ్యాయి. టెట్‌కు, డీఎస్సీకి భిన్నమైన సిలబస్ ఉండటంతో చదవడానికి సమయం సరిపోవడం లేదని పలువురు అభ్యర్థులు సోమవారం ఉదయం లక్డీకాపూల్‌లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి యత్నించారు.ఈ నేపథ్యంలోనే డీఎస్సీ పరీక్షల షెడ్యూల్‌లో ఎలాంటి మార్పు లేదని ప్రకటన వెలువడటం గమనార్హం.

## మణిపూర్‌లో

# రాహుల్ పర్యటన



**ఇంఫాల్, జూలై8:** మణిపూర్‌లోని జిరిబం, చురచంద్ పూర్ జిల్లాలలోని పునరావాస శిబిరాలను లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సోమవారం సందర్శించి అక్కడ తలదాచుకున్న నిర్వాసితులతో మాట్లాడారు. గత ఏడాది మే నెలలో ప్రారంభమైన జాతుల మధ్య ఘర్షణలలో ఇప్పటి వరకు 200 మంది మరణించగా నిర్వాసితులైన పౌరులు సహాయ శిబిరాలలో తలదాచుకున్నారు. మణిపూర్‌లోని రెండు లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్న తర్వాత ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మొట్టమొదటిసారి సంక్షుభిత రాష్ట్రాన్ని సందర్శిస్తున్నారు. ఘర్షణలు ప్రారంభ మైన తర్వాత రాహుల్ గాంధీ మణిపూర్‌ను సందర్శించడం ఇది మూడవసారి. ఈ ఏడాది జనవరిలో రాహుల్ తన భారత్ జోడో న్యాయ యాత్రను మణిపూర్ నుంచే మొదలు పెట్టడం విశేషం. తన తాజా పర్యటనలో రాహుల్ మొదగటా జిరిబం హయ్యర్ సెకండరీ స్కూలులో నెలకొల్పిన సహాయ శిబిరాన్ని సందర్శించారు. తాము ఎదుర్కొన్న దుర్భర పరిస్థితిని, తమ అనుభవాలను జిరిబంలో నిర్వాసితులు రాహుల్ గాంధీకి వివరించినట్లు మణిపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు కీషం మేఘచంద్ర విలేకరులకు తెలిపారు. వారికి అవసరాలు ఏమిటో కూడా రాహుల్ నిర్వాసితులను అడిగి తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ప్రధాన మంత్రి కాని, ముఖ్యమంత్రి కాని తమ వద్దకు రాలేదని ఒక బాలిక రాహుల్‌కు చెప్పినట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించాలని ఆ బాలిక రాహుల్‌ను కోరినట్లు ఆయన చెప్పారు. జిరిబంలో రాహుల్ గాంధీని కలుసుకునేందుకు వేలాది మంది తరలివచ్చారని, రాహుల్‌కు తమ కష్టాలు చెప్పుకుంటూ కన్నీరు పెట్టుకున్నారని మేఘచంద్ర తెలిపారు. జిరిబం నుంచి అస్సాంలోని సిల్చర్ మీదుగా రోడ్డు మార్గంలో ఇంఫాల్ విమానాశ్రయం చేరుకున్న రాహుల్ చురంద్‌పూర్ ఇజిల్లాలోని తుయిబాంగ్ గ్రామంలో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాన్ని సందర్శించారు. అక్కడ కూడా ఆయన నిర్వాసితులతో మాట్లాడారు. ప్రజలకు మద్దతు ఇవ్వడంతోపాటు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అంచనా వేయడమే రాహుల్ గాంధీ పర్యటన లక్షమని మేఘచంద్ర తెలిపారు. ఇటీవల జరిగిన ఘర్షణలలో తీవ్రంగా నష్టపోయిన బాధితుల

మిగతా 2లో..

## వివిధ కార్పొరేషన్లకు

# చైర్మన్‌ల నియామకం

### టీఎస్ఐఐసీ చైర్‌పర్సన్‌గా జగ్గారెడ్డి సతీమణి నిర్మలా రెడ్డి

### అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య

### మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఈరవత్రి అనీల్



**హైదరాబాద్, జూలై8, (క్విక్ టుడే) :** ఎంతో కాలంగా ఊరిస్తూ వస్తున్న కార్పొరేషన్ల పదవులను కాంగ్రెస్ సర్కార్ ఎట్టకేలకు భర్తీచేసింది. పలు కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. టీఎస్ఐఐసీ చైర్‌పర్సన్‌గా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సతీమణి నిర్మలా రెడ్డిని నియమించింది. అదేవిధంగా భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యను అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనీల్‌ను మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించింది. మొత్తం 34 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి జీవో విడుదల చేశారు. వీరంతా రెండేండ్ల పాటు పదవుల్లో కొనసాగనున్నారు. ఇందులో భాగంగా విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా అన్వేష్ రెడ్డి, ఆగ్రో పరిశ్రమల అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా కాసుల బాలరాజు,జంగా రాఘవరెడ్డి- ఆయిల్ సీడ్స్ అభివృద్ధి సంస్థ, మానాల మోహన్‌రెడ్డి- రాష్ట్ర సహకార సంఘం చైర్మన్, రాయల నాగేశ్వరరావు- గిడ్డంగుల సంస్థ చైర్మన్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్- ముదిరాజ్ కార్పొరేషన్, మెట్టు సాయికుమార్- మత్స్య సహకార సమాఖ్యరియాజ్- గ్రంథాలయ పరిషత్, పొదెం వీరయ్య- అటవీ అభివృద్ధి సంస్థ, కాల్వ సుజాత- ఆర్యవైశ్య కార్పొరేషన్, గురునాథ్ రెడ్డి- పోలీసు హౌసింగ్ కార్పొరేషన్,గిరిధర్ రెడ్డి- సెట్విన్ చైర్మన్, జనక్ ప్రసాద్- కనీస వేతనాల అడ్వైజరీ బోర్డ్,విజయ బాబు- వ్యవసాయాభివృద్ధి

మిగతా 2లో..

## నీట్ పేపర్ లీక్

# ఎంతమందికి చేరింది?

### పేపర్ లీకైనట్లు స్పష్టమవుతున్నందున ఇది తేలాలి

### ఎలా లీక్ అయ్యిందో కూడా తేల్చాలి

### దర్యాప్తు నివేదికను సమర్పించాలని ఆదేశాలు

### నీట్ లీక్‌పై సుప్రం ధర్మాసనం విచారణ..వాయిదా



**న్యూఢిల్లీ, జూలై8:** దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన నీట్ యూజీ 2024 పరీక్ష అక్రమాల వ్యవహారంపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షలో పేపర్ లీకైన మాట వాస్తవమేనని కోర్టు స్పష్టం చేసింది. అయితే ఎక్కడ ఎలా లీకైందీ, ఎంతమందికి చేరిందన్నది కూడా తెలుసుకోవాల్సి ఉందన్నారు. లీకైన ప్రశ్నపత్రం సోషల్‌మీడియాలో వ్యాప్తి చేశారని తెలిసినా మళ్లీ పరీక్ష నిర్వహించాలని చెబుతాం. కానీ, రీ-టెస్ట్‌కు ఆదేశించే ముందు.. లీకైన పేపర్ ఎంతమందికి చేరిందో తేలాల్సి ఉందని సుప్రీం ధర్మాసనం తెలిపింది. ఇది 23లక్షల మందితో జీవితాలతో ముడిపడిన అంశం అయినందున.. 'నీట్ రీటెస్ట్'ను తాము చివరి అవకాశంగా పరిగణిస్తామని వెల్లడించింది. నీట్ యూజీ ప్రశ్నపత్రం లీకైందని, అవకతవకలు, అక్రమాలు జరిగాయని, పరీక్షను రద్దు చేయాలని సుప్రీం కోర్టులో మొత్తం 38 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. నీట్ ప్రశ్నపత్రం లీకైంది అన్న విషయం స్పష్టమైంది. పరీక్ష పవిత్రతను దెబ్బతీశారని రుజువైనా లేదా నేరం చేసిన వారిని గుర్తించలేకపోయినా మేం నీట్ రీ-టెస్ట్‌కు ఆదేశిస్తాం.

మిగతా 2లో..



## పేదల ఇళ్లను కూల్చడమే

# ప్రభుత్వ కర్తవ్యమా?

### మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

### పీర్జాదిగూడలోని సత్యనారాయణపురం, సాయి ఐశ్వర్య కాలనీల్లో ఇళ్ల కూల్చివేతల పరిశీలన

### బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్

2

# వైఎస్ స్ఫూర్తితోనే ఆరు గ్యారెంటీల అమలు

**- ఆయన పాదయాత్రతోనే కాంగ్రెస్‌కు అధికారం - పార్టీకోసం కష్టపడ్డవారికి పదవులు ఇస్తున్నామన్న సీఎం**

**- ఆగస్ట్ 15 కల్లా రుణమాఫీ చేసి తీరుతామన్న భట్టి - వైఎస్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నేతల నివాళి**



**హైదరాబాద్,జూలై8:** దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళి అర్పించారు. ఆయన జయంతిని పురస్కరించుకుని సెం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు నివాళి అర్పించారు. వైఎస్ విగ్రహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులర్పించారు. వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా బంజారాహిల్స్‌లోని సిటీ సెంటర్ వద్దనున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. అనంతరం గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఇన్చార్జ్ దీపాదాస్ మున్షి, కేవీపీ రామచంద్రారవు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో సంక్షేమాన్ని గుర్తు చేసేది వైఎస్సార్ పాలన అని, వైఎస్ ముద్ర పేదల గుండెల్లో బలంగా ఉందని, ఆరు గ్యారంటీలకు వైఎస్ఆర్ స్ఫూర్తి అని అన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ పాదయాత్రతో గతంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇటీవల రాహుల్ గాంధీ పాదయాత్రతో పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా ఉంది. రాహుల్‌ను ప్రధాని చేయాలని వైఎస్ఆర్ సంకల్పించారు. రాహుల్‌ను ప్రధానిని చేస్తేనే పేదలకు సంక్షేమం అందుతుంది. వైఎస్ఆర్ స్ఫూర్తితోనే రాహుల్‌ను ప్రధానిని చేసే విధంగా మనం ముందుకెళ్లాలని అన్నారు. వైఎస్ఆర్ ఆశయం అంటే సంక్షేమం, అభివృద్ధి. మూసీ ప్రక్షాళన చేయాలనే ఆలోచన వైఎస్ఆర్ స్ఫూర్తితోనే ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేసిన వారికి ఛైర్మన్ పదవులు ఇచ్చాం. ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది. రాహుల్ గాంధీ నాయకత్వానికి వ్యతిరేకంగా వెళ్లేవారు వైఎస్ వారసులు కాదు. పీసీసీ అధ్యక్షుడిగా మూడు సంవత్సరాలు ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొన్నా అని రేవంత్ తెలిపారు.దేశానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తన లక్ష్యమని వైఎస్ అనేవారని, కాలం కాటువేసిందో, దురదృష్టం వెంటాడిందో గానీ రాహుల్ ప్రధాని కాకముందే వైఎస్ చనిపోయారని రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ పాదయాత్రకు స్ఫూర్తి వైఎస్ చేసిన పాదయాత్ర అని, రాహుల్ పాదయాత్ర కూడా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణమని అన్నారు. రాహుల్ ప్రధాన ప్రతిపక్ష నేతగా రాణిస్తున్నారని, ప్రధాని పదవికి రాహుల్ ఒక్క అడుగు దూరంలోనే అన్నారని, రాహుల్ ప్రధాని కావడం నేటి చారిత్రక అవసరమన్నారు. కష్టపడి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలని, ఆయనను ప్రధాని చేయడానికి కృషి చేసేవారే వైఎస్ వారసులని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వానికి వ్యతిరేకంగా వెళ్ళేవారు వైఎస్ వారసులు కాదన్నారు. రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈరోజు 35 మందికి కార్పొరేషన్ పదవులు ఇచ్చామన్నారు. ఒక్కరు కూడా పైరవీకారులు లేరని, ప్రతి ఒక్క కార్యకర్తను కాపాడుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా నడుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. వైఎస్‌లాగా ప్రజల కోసం పని చేస్తామని తెలిపారు. వైఎస్ ప్రజల హృదయాల్లో ఉన్నారన్నారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో పేదవాళ్ళు కలలో కూడా ఊహించని విధంగా సంక్షేమాన్ని పొందారని గుర్తుచేశారు. వైఎస్ ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్య శ్రీ పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. రాబోయే రెండు దశాబ్దాలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోసం నాయకులందరం కలిసికట్టుగా ఉందామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకంతో భారీ చేరికలు జరుగుతున్నాయన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసి తీరుతామని తేల్చి చెప్పారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తల ఎత్తుకొని తిరిగేలా చేస్తామన్నారు. కాంగ్రెస్ పాత నాయకులందరూ పార్టీలోకి రావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

## పేదల ఇళ్లను కూల్చడమే

# ప్రభుత్వ కర్తవ్యమా?

**మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్**

**పీర్జాదిగూడలో ఇళ్ల కూల్చివేతల పరిశీలన**

**బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్**

హైదరాబాద్, జూలై 9 (క్విక్ టుడే ) : ప్రభుత్వ వ్యవస్థలు ప్రజల సమస్యలను పరిష్కరించాలి కానీ వారినే ఇబ్బంది పెట్టకూడదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం పీర్జాదిగూడలోని సత్యనారాణపురం, సాయి ఐశ్వర్య కాలనీల్లోని ప్రభుత్వ సీలింగ్ భూముల్లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేతల చర్యలకు పాల్పడ్డారు. దీంతో ఎంపీ కూల్చివేతలను పర్యవేక్షించారు. అనంతరం ఆయన బీజేపీ కేంద్ర కార్యాలయంలో బాధితులతో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. పేదల ఇళ్లను కూల్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ కర్తవ్యమా? మీకు అధికారం ఇందుకే పట్టం కట్టబెట్టారా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనికి కేసీఆర్ ప్రభుత్వం, రేవంత్ ప్రభుత్వం అతీతం కాదన్నారు. పీర్జాదిగూడ వాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, కలెక్టర్, డిప్యూటీ సీఎం, జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబులకు ఫోన్ చేస్తే ఎవరు ఆన్సర్ చేయలేదన్నారు. ప్రజలు మీకు అధికారం కట్టబెడితే వీరు చేసే వాలకంమేంటో తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తాను 24 ఏళ్లుగా ఇట్లాంటి దుర్మార్గపు నీతిమాలిన పనులను చూడలేదన్నారు. కాంగ్రెస్ నాయకులు ధర్మం, న్యాయం అని మాట్లాడుతూ.. పేదలపై దండయాత్ర చేయడమేంటని మండిపడ్డారు. కూల్చివేతలను ఆపాలని ఫోన్ చేస్తే ఏ ఒక్క ఎంపీ కూడా ఫోన్లు ఎత్తకుండా వ్యవహరించారని, ఇలాంటి వారు ఏం పాలన కొనసాగిస్తారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం అన్యాయం చేస్తుందని మొసలి కన్నీరు కార్చిన మీరు ప్రస్తుతం చేస్తున్నదేంటి అని ప్రశ్నించారు. పదేళ్లు అధికారం లేమని ఇప్పుడు అందుకున్న కాడికి దండుకున్నట్టు బిజీ అయిపోయారన్నారు. ప్రజల సమస్యల పట్ల మీకు చిత్తశుద్ధి లేదు అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గపు నీచమైన పనులను బిజెపి చూస్తూ ఉండదన్నారు. అధికారులు రాజకీయ నాయకులు చెప్పగానే వెళ్లి దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. పైస్థాయి నుంచి ఆదేశాలు ఉన్నాయని చట్టానికి విరుద్ధంగా పేదల ఇళ్లపై దౌర్జన్యం చేస్తారా అని మండిపడ్డారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా అధికారులు వారికి బానిసలుగా మారిపోతున్నారని దుయ్యబట్టారు. సత్యనారాయణపురం, సాయి ఐశ్వర్య, సాయిప్రియ ఎంక్లేవ్‌లో కూలగొట్టిన ఇళ్లకు నష్టపరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

# మహిళా సాధికారతకు పెద్దపీట

**- స్వయం సమృద్ది సాధించేలా ప్రోత్సాహకాలు - పలు స్వయం సమృద్ది వ్యాపారాలకు తోడ్పాటు**

**హైదరాబాద్,జూలై8:** మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు, కీలక ప్రాంతాల్లో మహిళా సంఘాలతో తెలంగాణ వంటకాల అమ్మకం దుకాణాలు ప్రారంభించిన ప్రభుత్వం...గ్రామీణ మహిళల ఆదాయ వనరలు పెంచే దశగా చర్యలు చేపట్టింది. వారితో నాటుకోళ్ల పెంపకం, పౌల్టీ ఫారాలు, పాడి ఉత్పత్తులు విక్రయ కేంద్రాలు, సంచార చేపల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయించనుంది. బ్యాంకుల ద్వారా వారికి ఆర్థికసాయం అందించాలని నిర్ణయించింది. ఇప్పటికే డ్వాక్రా సంఘాలకు రుణాలు అందించడం, వడ్డీ రాయితీలతో వారి కాళ్లపై వారు నిలుదొక్కుకునేలా చేయూత అందించిన ప్రభుత్వం...వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు మరో కీలక ముందడుగు వేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో మహిళాల ఆదాయం పెంచే మార్గాలను అన్వేషిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో నాటుకోళ్ల పెంపకం, పౌల్టీఫ్రారాలు ఏర్పాటుతోపాటు పాడి ఉత్పత్తులు, చేపల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థికంగా అండగా నిలవాలని నిర్ణయించింది. ఈ మేరకు బ్యాంకులతో చర్చించి మహిళా సంఘాలకు రుణాలు ఇప్పించనుంది. ఆసక్తి, అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి జిల్లాకు 500 మంది డ్వాక్రా సభ్యులకు పాడి పశువులు అందజేయనున్నారు. దీనికి నాలుగున్నర కోట్లు ఖర్చు కానుంది. ఒక్కొక్క సభ్యురాలికి ఒకటి లేదా రెండు పాడి గేదెలను అందజేయనున్నారు. ?

దీనికోసం లక్ష రూపాయలు రుణం ఇవ్వనున్నారు. పశువులు మేపుకునేందుకు అనువైన ప్రాంతం ఉన్న వారికే వీటిని మంజూరు చేయనున్నారు. నాటుకోళ్ల పెంపకం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడానికి ప్రభుత్వం సాయం అందించనుంది. ఒక్కో జిల్లాకు 3 కోట్లతో రెండు వేల డ్వాక్రా గ్రూప్ సభ్యురాళ్లకు నాటుకోళ్లను అందించనున్నారు. దీనికోసం ఒక్కొక్కరికీ 15వేల రూపాయల రుణం అందజేస్తారు. వీటి ద్వారా దాదాపు 100 వరకు నాటు కోళ్ల పిల్లలను తెచ్చి పెంచుకునే అవకాశం ఉంది. వీటితోపాటు కోళ్ల ఫారాలు పెట్టుకునేందుకూ ఆర్థికసాయం చేయనున్నారు. ప్రతి మండలానికి ఒకటి చొప్పున ఒక్కో యూనిట్‌కు రెండు లక్షల 91వేల రూపాయలు రుణం అందించ నున్నారు. సొంతంగా స్థలం ఉండి షెడ్డు వేసుకుని ఫారం ఏర్పాటు చేసుకునేందుకు ముందుకొచ్చే డ్వాక్రా గ్రూప్ సభ్యురాళ్లకు వీటిని మంజూరు చేయనున్నారు. కోళ్ల ఫారం నిర్వహణపైనా వీరికి శిక్షణ ఇవ్వనున్నారు. అలాగే చేపల విక్రయ కేంద్రాల ఏర్పాటుకు సైతం ప్రభుత్వం రుణం మంజూరు చేయనుంది. పాల విక్రయ కేంద్రాలను సైతం మండలానికి ఒకటి చొప్పున మహిళా సంఘాలకు అందజేయనున్నారు. బస్టాండ్లు(ఃబీబ ÷ాబిజీనిట), రైల్వేస్టేషన్లు, సినిమా థియేటర్లు, రైతు బజార్లు ఉండే ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తారు. ఒక్కో యూనిట్‌కు లక్షా 90వేల రూపాయల రుణం ఇవ్వనున్నారు. డ్వాక్రా సంఘాలకు ఉమ్మడి ఏపీలోనూ ప్రభుత్వాలు సాయం అందించాయి. మహిళలు ఆర్థికంగా నిలదొక్కునేందుకు వారితో కుట్టుపరిశ్రమలు ఏర్పాటు చేయించారు.అలాగే డ్వాక్వా ఉత్పత్తుల విక్రయాలకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రోత్సహించారు. గేదెలు కొనుగోళ్ల రుణాలు, గొర్రెల పెంపకానికి సాయం వంటివి చేశారు. మళ్లీ ఇప్పుడు రేవంత్‌రెడ్డి సర్కార్ మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు సాయం చేస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి..

## యుద్ధప్రాతిపదికన

# స్కిల్ వర్సిటీ

అనుసరించాలా.. అనేది కూడా పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ÷ఔనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణులైన ఒక కన్‌స్టలెంట్ ను నియమించుకోవాలని సీఎం చెప్పారు. యూనివర్సిటీ వ్యవహారాలకు పరిశ్రమల శాఖ నోడల్ డిపార్టుమెంట్ గా వ్యవహరిస్తుందన్నారు. ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, ఇన్వెస్ట్ మెంట్స్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణు వర్ధన్ రెడ్డి, డాక్టర్ రెడ్డిస్ ల్యాబ్ ఛైర్మన్ సతీష్ రెడ్డి, భారత్ బయోటెక్ హరి ప్రసాద్, క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, ఐ ల్యాబ్స్ శ్రీనిరాజు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మావేశానికి ముందు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్ ను ముఖ్యమంత్రి పరిశీలించారు. దాదాపు ఇరవై నిమిషాల పాటు కలియ తిరిగి అందులో ఉండే సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడే కాలేజీ సిబ్బందితో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

## మోదీకి రష్యా

# ఘన స్వాగతం

మాస్కో,జూలై8: ప్రధాని మోదీ రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం రష్యాకి చేరుకున్నారు. రష్యా రాజధాని మాస్కోలో ప్రధాని విమానం ల్యాండ్ కాగానే అక్కడి అధికారులు మోదీకి రెడ్ కార్పెట్ వేసి సాదర స్వాగతం తెలిపారు. దాండియా, గర్భా నృత్యాలతో రష్యా అధికారులు ఆయనకు స్వాగతం చెప్పారు. మోదీ కోసం, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇవాళ రాత్రి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ పర్యట నలో భారత్, రష్యాల మధ్య పలు ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది. రష్యా ఐదవ తరం ÷టైర్ జెట్ సుఖోయ్ 57కు సంబంధించి ఇద్దరు నేతలు చర్చించ నున్నారు. యాంటీ ట్యాంక్ షెల్స్‌ను తయారు చేయడంపై ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది. ప్రధాని మోదీ రష్యా పర్యటనలో రక్షణ, చమురు రంగాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నారు.ద్వైపాక్షిక సదస్సు పేరుతో మోదీ–పుతిన్ భేటీ జరుగుతున్నప్పటికీ.. ఈ సమావేశం ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా ఉండే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షు డు జో బైడెన్ నుండి చైనా అధ్యక్షుడు

## మణిపూర్‌లో

# రాహుల్ పర్యటన

సమస్యలను తెలుసుకోవడం పట్ల కాంగ్రెస్ చూపుతున్న చిత్తశుద్ధికి ఈ పర్యటనే నిదర్శనమని ఆయన అన్నారు. మణిపూర్‌లో గత ఏడాది మే నెలలో మైతీ, కుకీ జాతుల మధ్య ప్రారంభమైన హింసాత్మక ఘర్షణలలో 200 మందికిపైగా ఇరుపక్షాల ప్రజలు మరణించారు.

## నీట్ పేపర్ లీక్

# ఎంతమందికి చేరింది?

ఈ సందర్భంగా కేంద్రానికి న్యాయస్థానం కీలక ప్రశ్నలు సంధించింది. పేపర్ లీక్ తో ఇద్దరు విద్యార్థులకే సంబంధం ఉందని అంటున్నారు.. కానీ, అది 23లక్షల మంది జీవితాలతో ముడిపడిన అంశం. అందువల్ల, లీక్ ఎలా జరిగింది అనేది తెలుసుకోవాలి. లీకైన పేపర్ ఎంతమందికి చేరిందో గుర్తించారా? ఎలా చేరిందో తెలుసుకున్నారా?లీకేజీతో లబ్ధిపొందిన విద్యార్థులపై ఏం చర్యలు తీసుకున్నారు?ఎంతమంది విద్యార్థుల ఫలితాలను హోల్డ్‌లో ఉంచారు?వీటికి సమాధానాలు కావాలి. వీటన్నిటిపై సమగ్ర దర్యాప్తు జరగాలని ధర్మాసనం ఆదేశించింది. అన్నీ పరిశీలించిన తర్వాత దీనిపై తీర్పు చెబుతామని వెల్లడించింది. నీట్ వ్యవహారంపై దర్యాప్తు ఎక్కడిదాకా వచ్చిందో తెలుపుతూ తమకు నివేదిక సమర్పించాలని సీబీఐని కోర్టు ఆదేశించింది. ప్రశ్నపత్రం తొలిసారి ఎప్పుడు లీకైందన్న విషయాన్ని వెల్లడించాలని జాతీయ టెస్టింగ్ ఏజెన్సీకి సూచించింది. ఈ ఏడాది మే 5వ తేదీన దేశవ్యాప్తంగా నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించారు. అయితే పరీక్ష పేపర్ లీక్ అవడంతో పాటు పరీక్ష నిర్వహణలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు వార్తలు రావడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు రావడంపైనా పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలోనే సుప్రీం ఆదేశాల మేరకు ఇటీవల గ్రేస్ మార్కులు కలిపిన 1563 మందికి మళ్లీ పరీక్ష నిర్వహించి సవరించిన నీట్ ర్యాంకుల జాబితాను ఎన్‌టీఏ విడుదల చేసింది.

## వివిధ కార్పొరేషన్లకు

# చైర్మన్‌ల నియామకం

కార్పొరేషన్,రాయుడు సత్యనారాయణ– హాండిక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, అనితా ప్రకాశ్ రెడ్డి– ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్, మన్నె సతీశ్ కుమార్– టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, జబ్బార్– మైనార్టీ ÷నాన్స్ కార్పొరేషన్, అలేఖ్య పుంజాల– సంగీత నాటక అకాడమీ.ఈరవత్రి అనిల్– మైనింగ్ కార్పొరేషన్, పల్లా నర్సింహారెడ్డి– అర్బన్ డెవలప్‌మెంట్, ఇనగాల వెంకట్రామిరెడ్డి– కుడా చైర్మన్,నరేందర్ రెడ్డి– శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ,పటేల్ రమేశ్ రెడ్డి– స్టేట్ టూరిజమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంఏ ఫహీమ్– తెలంగాణ ఫుడ్స్‌బండారు శోభారాణి– ఉమెన్స్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్,ఎం. వీరయ్య– వికలాంగుల కార్పొరేషన్, కే.శివసేనా రెడ్డి– స్పోర్ట్స్ అథారిటీ,ఎన్. ప్రీతమ్– షెడ్యూల్డ్ క్యాస్ట్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్,నూతి శ్రీకాంత్– బీసీ కోఆపరేటివ్ ÷నాన్స్ కార్పొరేషన్, బెల్లయ్య నాయక్– ఎస్టీ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, కే. తిరుపతి– గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్, జే. జైపాల్– వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థలకు చైర్మన్లుగా నియమితులయ్యారు.

# అసోంను వదలని వరదలు

**కజిరంగ పార్క్‌లో వన్యప్రాణుల మృత్యువాత**

**జంతువుల రక్షణకు శ్రమిస్తున్నామన్న సిఎం హిమంత బిశ్వశర్మ**



**గువాహటి,జూలై8:** అస్సాంలో వరదల బీభత్సం కొనసాగుతోంది. ఆరున్నర లక్షల మంది ఈ వరద బారినపడ్డారు. ఈ వరదల వల్ల అక్కడి కజిరంగ నేషనల్ పార్క్‌లోని 129 వన్యప్రాణులు మృత్యువాత పడినట్లుగా అధికారులు వెల్లడించారు. కజిరంగా నేషనల్ పార్క్‌లోకి భారీగా చేరిన వరద నీటిలో ఖడ్గమృగం ఇబ్బందిపడుతున్న వీడియోను రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఇటీవల కజిరంగాలో వరద పరిస్థితుల గురించి తెలుసుకుంటున్నప్పుడు, వరద నీటిలో చిక్కుకొని ఒంటరిగా ఉన్న ఓ ఈ ఖడ్గ మృగాన్ని గమనించి, దానిని వెంటనే రక్షించాల్సిందిగా అధికారులను ఆదేశించాను. రాష్ట్రాన్ని ముంచెత్తుతున్న వరదలు మానవులకు, వన్యప్రాణులకు ప్రమాదకరంగా మారాయి. ప్రజల సంరక్షణార్థం రాష్ట్రంలోని సహాయక బృందాల బృందం 24 గంటలు శ్రమిస్తున్నాయని శర్మ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. వరదల కారణంగా ఇప్పటివరకు 6 ఖడ్గమృగాలు, 100 హాగ్ జింకలు, రెండు సాంబార్, ఒక ఒట్టర్ సహా 114 వన్యప్రాణులు ప్రాణాలు కోల్పోయాయి. మరికొన్ని హాగ్ జింకలు, ఖడ్గమృగాలు, సాంబార్ సహా 96 వన్యప్రాణులను రక్షించారు. కాగా 2017 సంవత్సరంలో సంభవించిన భారీ వరదలకు ఈ పార్క్‌లోని 350 వన్యప్రాణులు మృత్యువాత పడ్డాయి. ఈ ఏడాది వరదలకు రాష్ట్రంలో 24 లక్షల మంది ప్రభావితమయ్యారు. బ్రహ్మపుత్ర దాని ఉప నదులు ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. కమ్రూప్ జిల్లాలో కొండ చరియలు విరిగిపడడంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. వరదలు, కొండచరియలు విరిగిపడడం, తుపానుల కారణంగా ఇప్పటివరకు మరణించిన వారి సంఖ్య 64కి చేరింది.

# ట్రాన్స్‌జెండర్స్‌కు ప్రోత్సాహకాలు అందిస్తాం

**స్వయం సమృద్ధికి తోడ్పాటు ఇస్తాం: కోమటిరెడ్డి**

**నల్లగొండ,జూలై8:** ట్రాన్స్‌జెండర్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. వారికి అన్నివిధాలుగా అండగా ఉంటామని అన్నారు.. చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో పాల్గొన్నారు. యువతులకు,ట్రాన్స్ జెండర్స్‌కి స్వయం ఉపాధి కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. స్వచ్ఛంద సంస్థలు మహిళల కోసంఅభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ముందుకు వస్తున్నారని చెప్పారు. కోమటిరెడ్డి ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా ఈ కార్యక్రమనికి 2 లక్షల రూపాయల విరాళం అందజేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించారు. సమాజంలో ట్రాన్సజెండర్స్ ను చూస్తుంటే బాధ కలుగుతుందన్నారు. వైఎస్సార్ ఆశయ సాధనకు ఈ కార్యక్రమం తోడ్పాటు అవుతుందని చెప్పారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. శిశు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు అధికారులు అవగాహన కల్పించాలని కోరారు. మహిళల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల పథకాలు అమలు చేస్తుందన్నారు. పాఠశాలలో బాలికల టాయిలెట్స్, క్లాస్ రూమ్స్, సౌకర్యాల కల్పన కోసం నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. కలెక్టర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి..సంరక్షించాలి

**భవిష్యత్ తరానికి మంచి వాతావరణం ఇవ్వాలి**

**వనమహోత్సవంలో మొక్కలు నాటిన మంత్రి పొన్నం**

**హైదరాబాద్,జూలై8:** మొక్కలు నాటడం అంటే భవిష్యత్తు తరాలకు సహకారం అందించడమని, పర్యావరణానికి కాపడుకోవడమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేసినా ప్రజల సహకారం అవసరమని తెలిపారు. మొక్కలు నాటడమే కాదు వాటి నిర్వహణా బాధ్యతను కూడా ప్రజలు తీసుకోవాలని సూచించారు.

# సెంచరీ చేసిన బ్యాట్ నాది కాదు



ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా హరారే వేదికగా ఆదివారం జింబాబ్వేతో జరిగిన రెండో టీ20లో భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ సెంచరీ బాదిన సంగతి తెలిసిందే. 46 బంతుల్లో 7 ఫోర్లు, 8 సిక్సులతో సెంచరీ చేశాడు. అభిషేక్‌కు ఇది రెండో అంతర్జాతీయ మ్యాచ్ కాగా.. తొలి సెంచరీ బాదాడు. తక్కువ ఇన్నింగ్స్‌ల్లో సెంచరీ అందుకున్న భారత ఆటగాడిగా అరుదైన రికార్డు సృష్టించాడు. అయితే ఈ మ్యాచ్‌లో వాడిన బ్యాట్ తనది కాదని అభిషేక్ చెప్పాడు. తాను తన స్నేహితుడు, టీమిండియా తాత్కాలిక కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాట్‌తో ఆడానని తెలిపాడు. సెంచరీ చేసిన అభిషేక్ శర్మకు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఈ సందర్భంగా శుభ్‌మన్ గిల్‌తో తనకున్న అనుబంధాన్ని అభిషేక్ గుర్తుచేసుకున్నాడు. 'అండర్ 12 నుంచి గిల్, నేను కలిసి ఆడుతున్నాం. నా కంటే ముందే గిల్ జట్టులోకి వచ్చాడు. నేను భారత జట్టుకు ఎంపికైనప్పుడు ఫస్ట్ కాల్ అతడి నుంచే వచ్చింది. చాలా సంతోషించాడు. ఈ మ్యాచ్‌లో నేను గిల్ బ్యాట్‌తోనే ఆడాను. ఆ బ్యాట్‌కు, గిల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. ఒత్తిడి ఉన్న మ్యాచ్‌లలో నేను గిల్ బ్యాట్‌తోనే అడుగుతా. అండర్ 12 రోజుల నుంచి ఇది కొనసాగుతోంది. ఐపీఎల్‌లో కూడా అతడి బ్యాట్‌తో ఆడాను' అభిషేక్ తెలిపాడు. 'నేను రాణించడానికి కారణం యువరాజ్ సింగ్. యువీ పాజీ నాకు చాలా అండగా నిలుస్తాడు. నన్ను నేను సిక్సర్ కింగ్ లేదా మరోవిధంగా అస్సలు ఊహించుకోను. లాఫ్టెడ్ షాట్స్ ఆడటానికి అనుమతించిన మా నాన్నకు థాంక్స్. సాధారణంగా యువ ఆటగాళ్లు ఈ షాట్లు ఆడటానికి కోచ్‌లు అనుమతించరు. మా నాన్న ఎప్పుడూ ఒక విషయం చెప్పేవారు. నువ్వు లాఫ్టెడ్ షాట్ ఆడితే.. బంతి మైదానం బయట ఉండాలనే వారు. ఈ మ్యాచ్‌లో నా ప్రణాళికలు అన్ని వర్కౌట్ అయ్యాయి. మొదటి కొన్ని బంతుల్లో ఫోర్లు లేదా సిక్స్‌లు బాదితే.. అది నా రోజు అని నమ్ముతాను' అని అభిషేక్ శర్మ చెప్పాడు.

# బాబర్ ఆజంపై పీసీబీ వేటు?



వరుస పరాభవాలతో డీలా పడ్డ పాకిస్తాన్ క్రికెట్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని బోర్డు పట్టుదలగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే టెస్టు జట్టు హెడ్ కోచ్‌గా జాసెన్ గిల్లెస్పీకి బాధ్యతలు అప్పగించిన పాక్ క్రికెట్ బోర్డు(పీసీబీ).. పరిమిత ఓవర్ల క్రికెట్ ప్రక్షాళనపైనా దృష్టి సారించినట్లు సమాచారం. ఇందులో భాగంగా వన్డే, టీ20 జట్ల కెప్టెన్‌గా ఉన్న బాబర్ ఆజంపై వేటు వేయనున్నట్లు తెలుస్తోంది. సారథిగా అతడిని తప్పించేందుకు బోర్డు మొగ్గుచూపుతున్నట్లు పాక్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. కాగా వన్డే వరల్డ్‌కప్-2023లో పాకిస్తాన్ కనీసం సెమీస్ కూడా చేరకుండానే నిష్క్రమించిన నేపథ్యంలో బాబర్ ఆజం మూడు ఫార్మాట్ల కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో టెస్టు పగ్గాలను షాన్ మసూద్‌కు అప్పగించిన పీసీబీ.. టీ20 సారథిగా షాహిన్ అఫ్రిదిని నియమించింది.అయితే, షాహిన్ కెప్టెన్‌గా ఆకట్టుకోకపోవడంతో టీ20 ప్రపంచకప్-2024 ఆరంభానికి ముందే బాబర్ ఆజంకు తిరిగి వన్డే, టీ20 నాయకుడిగా బాధ్యతలు అప్పగించింది. కానీ.. ఈసారి కూడా అతడికి చేదు అనుభవమే ఎదురైంది. గత టీ20 ప్రపంచకప్‌లో జట్టును ఫైనల్ వరకు చేర్చిన బాబర్ ఆజం.. ఈసారి మాత్రం ఘోరంగా విఫలమయ్యాడు. కనీసం గ్రూప్ దశ దాటకుండానే పాకిస్తాన్ ఇంటిబాట పట్టింది. ఈ నేపథ్యంలో బాబర్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించాలంటూ పాక్ మాజీ క్రికెటర్లు పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. అదే విధంగా.. బంధుప్రీతికి తావు లేకుండా జట్టును ఎంపిక చేయాలంటూ ఆజం ఖాన్ వంటి వాళ్లపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రక్షాళన చర్యలు చేపట్టిన పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నక్వీ.. కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఆటగాళ్ల ఫిట్‌నెస్, క్రమశిక్షణ తదితర అంశాలకు సంబంధించి ప్రధాన కోచ్ గ్యారీ కిర్‌స్టెన్, ఛీఫ్ సెలక్టర్ వహాబ్ రియాజ్‌లను నివేదిక సమర్పించాల్సిందిగా ఆదేశించినట్లు తెలుస్తోంది. కిర్‌స్టన్ నిర్ణయం మేరకే అదే విధంగా.. పరిమిత ఓవర్ల క్రికెట్ కెప్టెన్ విషయంలో కిర్‌స్టన్ నిర్ణయం మేరకే ముందుకు వెళ్లాలని నక్వీ భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో బాబర్ ఆజంపై వేటు వేయడం ఖాయంగా కనిపిస్తోందని పాక్ మీడియా ప్రచారం చేస్తోంది. మరోవైపు.. దేశవాళీ క్రికెట్ స్వరూపం గురించి మాజీ క్రికెటర్లతో చర్చించి రూట్‌మ్యాప్ తయారు చేయాలని పీసీబీ నిర్ణయించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో.. పాకిస్తాన్ క్రికెట్ బాగు కోరే 30- 35 మంది అంతర్జాతీయ క్రికెటర్లు పీసీబీ చైర్మన్‌ను సోమవారం కలిసి తమ సలహాలు, సూచనలు అందించేందుకు సిద్ధమైనట్లు జియో న్యూస్ వెల్లడించింది. కాగా పాకిస్తాన్ తదుపరి తమ పరిమిత ఓవర్ల సిరీస్‌లో ఆస్ట్రేలియాను ఢీకొట్టనుంది. ఇదిలా ఉంటే.. టీ20 ప్రపంచకప్-2024 విజేతగా టీమిండియా అవతరించిన విషయం తెలిసిందే.

# ఒక్కో ఆటగాడికి రూ.5 కోట్లు




వెస్టిండీస్ గడ్డపై టీ20 ప్రపంచకప్ 2024 ట్రోఫీ గెలిచిన భారత జట్టుకు రూ.125 కోట్ల నగదు బహుమతిని బీసీసీఐ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన చెక్కును గత గురువారం (జూన్ 4) వాంఖడే స్టేడియంలో జరిగిన విజయోత్సవ కార్యక్రమంలో టీమిండియాకు బీసీసీఐ అందజేసింది. పొట్టి ప్రపంచకప్‌లో పాల్గొనేందుకు ఆటగాళ్లతో పాటు రిజర్వ్ ప్లేయర్స్, కోచింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది కలిపి మొత్తం 42 మంది అమెరికా, వెస్టిండీస్ వెళ్లగా.. ఎవరికి ఎంత దక్కుందని అందరి మదిలో ఉంది. తాజాగా దీనిపై క్లారిటీ వచ్చింది. భారత జట్టులోని 15 మంది ఆటగాళ్లకు ఒక్కొక్కరికి రూ.5 కోట్లు దక్కనుంది. టీ20 ప్రపంచకప్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడని ప్లేయర్స్ కూడా రూ.5 కోట్లు అందుకుంటారు. ప్రపంచకప్‌లో ఆడని సంజూ శాంసన్, యుజ్వేంద్ర చహల్, యశస్వి జైస్వాల్‌లకు కూడా రూ.5 కోట్లు దక్కనున్నాయి. హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కూడా రూ.5 కోట్లు అందుకోనున్నారు. బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్, ఫీల్డింగ్ కోచ్ దిలీప్, బౌలింగ్ కోచ్ పరాస్ మాంబ్రేలకు తలో రూ.2.5 కోట్లు దక్కనున్నాయి. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌తో సహా సెలక్షన్ కమిటీ సభ్యులకు ఒక్కొక్కరు రూ.కోటి అందుకోనున్నారు. సహాయక సిబ్బందిలో ఉన్న ఒక్కొక్కరు రూ.2 కోట్లు అందుకుంటారు. సహాయక సిబ్బందిలో ముగ్గురు ఫిజియోథెరపిస్ట్‌లు, ముగ్గురు త్రోడౌన్ స్పెషలిస్టులు, ఇద్దరు మసాజర్‌లు, స్ట్రెంగ్త్ అండ్ కండిషనింగ్ కోచ్ ఉన్నారు. ఇక టీ20 ప్రపంచకప్‌కు రిజర్వ్ ఆటగాళ్లుగా ఎంపికైన ఒక్కొక్కరు రూ.కోటి అందుకోనున్నారు. రింకు సింగ్, శుభ్‌మన్ గిల్, అవేశ్ ఖాన్, ఖలీల్ అహ్మద్‌లు రిజర్వ్ ప్లేయర్స్‌గా వెళ్లిన విషయం తెలిసిందే.

# వన్డే, టెస్టుల్లో కెప్టెన్‌గా కొనసాగనున్న రోహిత్ శర్మ

టీ20 వరల్డ్ కప్ 2024 కంటే ముందు.. రోహిత్ శర్మ టీ20 కెరీర్‌పై చాలా విమర్శలు వచ్చాయి. పైగా ఐపీఎల్ 2024లో ము?ంబై ఇండియన్స్ ఓపెనర్‌గా రోహిత్ పెద్దగా రాణించకపోవడంతో.. ఇక టీ20 వరల్డ్ కప్ కూడా పోయినట్లే అని కొంతమంది అన్నారు. అయితే.. ఒక్కసారి టీ20 వరల్డ్ కప్ మొదలవ్వగానే తన సత్తా ఏంటో చూపిస్తూ.. బ్యాటర్‌గా దుమ్మురేపుతూ.. కెప్టెన్‌గా టీమ్‌ను ముందుండి నడిపించాడు రోహిత్ శర్మ. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ.. దేశానికి రెండో టీ20 వరల్డ్ కప్ అందించాడు.

టీ20 వరల్డ్ కప్ కంటే ముందు రోహిత్ కెప్టెన్సీ విషయంలో వచ్చిన విమర్శలకు బీసీసీఐ కార్యదర్శి ఒక్క స్టేట్‌మెంట్‌తో పుల్‌స్టాప్ పెట్టిన విషయం తెలిసిందే. 'రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీమిండియా టీ20 వరల్డ్ కప్ ఆడుతుంది, జూన్ 29న బార్బడోస్ వేదికగా టీ20 వరల్డ్ కప్ గెలుస్తున్నాం' అని జైషా చేసిన వ్యాఖ్యతో రోహిత్ శర్మను టీ20 కెప్టెన్సీ నుంచి తప్పిస్తారనే పుకార్లకు తెరపడింది. టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత.. రోహిత్ శర్మ అంతర్జాతీయ టీ20 కెరీర్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. టీ20ల నుంచి తప్పుకున్న తర్వాత.. మరోసారి రోహిత్ శర్మ కెప్టెన్సీ విషయంలో రూమర్లు చెలరేగాయి. టెస్టు కెప్టెన్సీ నుంచి రోహిత్ శర్మను తప్పిస్తారని, లేదు లేదు వన్డేల నుంచి కెప్టెన్‌గా తప్పించి.. కేవలం టెస్టులకు మాత్రమే కెప్టెన్‌గా కొనసాగిస్తారని, పరిమిత ఓవర్ల ఫార్మాట్లకు ఒకే కెప్టెన్ ఉండాలనే ఫార్ములాను బీసీసీఐ ఫాలో అవుతుందనే గుసగుసలు వినిపించాయి. ఈ పుకార్లకు కూడా ఒక్క దెబ్బతో పుల్‌స్టాప్ పెట్టేశాడు బీసీసీఐ కార్యదర్శి జై షా. 'రోహిత్ శర్మ కెప్టెన్సీలో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్, ఛాంపియన్స్ ట్రోఫీ గెలుస్తామనే నమ్మకం తనకు ఉంది' అంటూ ప్రకటించాడు. ఈ ప్రకటనతో 2025లో జరగబోయే డబ్ల్యూటీసీ(ఒక వేళ ఇండియా ఫైనల్‌కి వెళ్తే), పాకిస్థాన్ వేదికగా జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 వరకు రోహిత్ శర్మనే భారత జట్టు కెప్టెన్‌గా విషయం తేలిపోయింది. టీ20లకు రోహిత్ శర్మ గుడ్‌బై చెప్పినా.. వన్డే, టెస్టుల్లో రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగనున్నాడు.

మరి టీ20లకు ఎవర్ని కెప్టెన్‌గా నియమిస్తారో చూడాలి. మరి రోహిత్ శర్మ కెప్టెన్సీ విషయంలో జైషా ఇచ్చిన క్లారిటీపై మీ అభిప్రాయాలను కామెంట్ల రూపంలో తెలియజేయండి.

# డాలర్ దెబ్బకు రూపాయి విలవిల

## - రూపాయిని నిలబెట్టే మార్గమేదీ ? - ఫలించని దిద్దుబాటు చర్యలు




అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజురోజుకు పతనం అవుతోంది. ఇది మరింతగా అగాథంలోకి పడిపోతోంది. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా డాలర్ విలువ రూ.83.47కు చేరువయ్యింది. రికార్డు స్థాయికి చేరిన మన విదేశీ మారక నిల్వలు ఇప్పుడు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూపాయి అదుపునకు ఆర్బీఐ యధేచ్ఛగా డాలర్లను వెదజల్లడం, విదేశీ ఇన్వెస్టర్లు డాలర్లను తరలించుకుపోవడంతో ఇప్పుడు మన వద్ద ఫారెక్స్ నిల్వలు కరిగిపోతున్నాయన్న ఆందోళన కూడా ఉంది. ఇలా ఒకదాని వల్ల మరొకటి పెరిగిపోవడం, తద్వారా రూపాయి మరింత క్షీణించడం, ధరలు ఆకాశాన్నం టడం చకచకా జరిగిపోతాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆల్‌టైం రికార్డ్ గా చూడాలి. డాలర్ మారకంలో రూపాయి విలువ రికార్డు కనిష్టస్థాయికి పడిపోయి రూ.83.47 వైపు చూస్తున్నది. కరెన్సీ పతనంతో పెట్రోల్, డీజిల్, వంటనూనెలు, పప్పులు తదితరాల ధరలన్నీ ఆకాశాన్ని తాకాయి. రూపాయి పతనాన్ని నిలువరించేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేకుండాపోయింది. 2014కు ముందు బిజెపి అధికారంలోకి రాకముందు.. డాలర్‌తో రూపాయి విలువ 68కి పడిపోతే నరేంద్ర మోడీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రూపాయి ఐసియులో పడిపోయిందని.. తాము అధికారంలోకి వస్తే దేశీయ కరెన్సీని ప్రపంచ మార్కెట్‌లో నిలదొక్కుకునేలా చేస్తామని అనేక గొప్పలు చెప్పారు. ప్రస్తుతం అంతకంటే దారుణమైన స్థితిలోకి రూపాయి పడిపోతున్న ప్పటికీ.. కట్టడి చర్యలు కానరావడం లేదని నిపుణులు విమర్శిస్తున్నారు. దేశీయ గణంకాలు బలహీనంగా చోటు చేసుకో వడానికి తోడు అంతర్జాతీయం గా డాలర్ విలువ పెరగడం రూపాయిని ఒత్తిడికి గురి చేసిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. ప్రస్తుత ఏడాది జూన్‌లో భారత ఎగుమతుల కంటే దిగుమతులు అధికంగా చోటు చేసుకోవడం.. రికార్డ్ స్థాయిలో వాణిజ్య లోటు పడటంతో రూపాయిపై మరింత ఒత్తిడి చోటు చేసుకుంది. డాలర్‌తో రూపాయి విలువ ఇంతటితోనే ఆగుద్దని అనుకోవడానికి లేదని ఆర్థికనిపుణులు పేర్కొంటున్నారు. భారత్‌లోనూ మందగమన భయాలు, అధిక చమురు ధరలు, అంతర్జాతీయ ప్రతికూల అంశాలు, ఎఫ్ఐఐలు వరుసగా తరలిపోవడం, ఆర్‌బిఐ వద్ద మారకం నిల్వలు తగ్గిపోవడం తదితర అంశాలు రూపాయిని కుదేలు చేస్తున్నాయి. రూపాయి పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో దిగుమతి ఆధారిత అనేక ఉత్పత్తుల ధరలు భారీగా పెరగనున్నాయి. చమురు ధరలు ఎగిసిపడనున్నాయి. అధిక ధరలతో ఇప్పటికే ప్రజలు తీవ్ర బెంబేలెత్తుతున్నారు. విదేశీ అప్పులు తీవ్ర భారం కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మరింత పన్నుల భారాన్ని మోపనుంది. ద్రవ్యోల్బణం ఎగిసిపడనుంది. వృద్ధి రేటుపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఈ చర్యలను కట్టి చేసేందుకు ఆర్థిక ప్రణాళికలు అవసరం. విదేశాల నుంచి దిగుమతలుపై కఠిన ఆంక్షలు విధించాల్సిందే. అలాగే మన పంట విధానాలను సమీక్షించి ఎగుమతులను ప్రోత్సహించాలి. కరెంట్ ఖాతా లోటు, వాణిజ్య లోటు వాటి లోతెంతో చూపిస్తున్నాయి. విదేశీ రుణం పెరిగి పోయింది. రూపాయి నిలువునా పతనమయ్యింది. వీటికితోడు చమురు, పెట్రో కంపెనీలపై రూ.లక్ష కోట్ల ఆదాయాన్ని తెచ్చేందుకు పన్నులు వడ్డించారు. బంగారంపై సుంకాలు వేసి ధరలు పెంచేశారు. జీఎస్టీ మినహాయింపులో ఉన్న నిత్యావసరాలపై కూడా పన్ను వేశారు. ఆర్థిక మంత్రి చెప్పినట్టు కేంద్ర ప్రభుత్వానికిది ఇప్పుడు అసాధరణ పరిస్థితే. ఆర్థిక వ్యవస్థను ఎలా గాడిన పెట్టాలో దిక్కుతోచని స్థితి ఏర్పడింది. వచ్చే కొద్ది నెలల్లో అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు మాంద్యంలో చిక్కుకొంటే, భారత ఆర్థిక వ్యవస్థ సైతం తీవ్ర సంక్షోభంలోకి జారుకొం టుందని విశ్లేషకులు అంటున్నారు. బ్యాంకింగ్, కరెన్సీ, రుణ సంక్షోభాలు ముంచెత్తుతాయని అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తున్నాయి. కేంద్ర తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే వృద్ధి రేటు కుప్పకూలు తుందని రిజర్వ్‌బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురామ రాజన్ ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు.

# బల్క్ డిపాజిట్ పరిమితి 3 కోట్లు

## - 8వ'సారి' కీలక వడ్డీరేట్లు యథాతథం - ఆర్బీఐ ద్వైమాసిక ద్రవ్యసమీక్షలో నిర్ణయం
## - యూపీఐ లైట్ సేవలు విస్తృతం - వృద్ధిరేటు అంచనా 7.2 శాతానికి పెంపు



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) బల్క్ ఫిక్స్‌డ్ డిపాజిట్లకున్న పరిమితిని రూ.3 కోట్లకు పెంచింది. శుక్రవారం ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇక్కడ వెల్లడించారు. ఈ క్రమంలోనే ఇప్పటిదాకా రూ.2 కోట్లుగానే ఉన్న బల్క్ ఎఫ్‌డీల పరిమితిని రూ.3 కోట్లకు పెంచినట్టు చెప్పారు. ఈ నిర్ణయం బ్యాంకుల అసెట్ లయబిలిటీ మేనేజ్‌మెంట్‌ను మెరుగుపర్చగలదన్నారు. కాగా, రిటైల్ టర్మ్ డిపాజిట్ల కంటే ఈ బల్క్ ఎఫ్‌డీలపై వడ్డీరేట్లు కాస్త ఎక్కువగా ఉంటాయి. ఆయా బ్యాంకులు ఈ డిపాజిట్లపై వివిధ రకాల వడ్డీరేట్లను ఆఫర్ చేస్తుంటాయి. దీంతో డిపాజిట్‌దారులకు తాజా నిర్ణయం కలిసి రానున్నది. ఇదిలావుంటే ఇకపై షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు (ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మినహా), స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లోని రూ.2 కోట్లదాకా ఉన్న సింగిల్ రుపీ టర్మ్ డిపాజిట్లు కూడా రిటైల్ ఎఫ్‌డీల్లో భాగమేనని దాస్ వెల్లడించారు.

### 6.5 శాతం వద్దే రెపో

కీలక వడ్డీరేట్లను ఊహించినట్టుగానే వరుసగా ఎనిమిదోసారీ ఆర్బీఐ యథాతథంగానే ఉంచింది. రెపో రేటును 6.50 శాతం వద్దే ఉంచినట్టు గవర్నర్ దాస్ పేర్కొన్నారు. ఆరుగురు సభ్యులున్న మానిటరీ పాలసీ కమిటీలో మెజారిటీ సభ్యులు వడ్డీరేట్లను ఈసారి కూడా ఎక్కడివక్కడే ఉంచాలన్నారు. అయితే గతంతో పోల్చితే మాత్రం వడ్డీరేట్లను తగ్గించాలన్నవారి సంఖ్య పెరిగింది. పోయినసారి సమీక్షలో ఒక్కరే వడ్డీరేట్లను తగ్గించాలనగా, ఈసారి ఇద్దరన్నారు. గోయల్, వర్మ వారిలో ఉన్నారు. గవర్నర్ దాస్‌తోపాటు శశాంక, రాజీవ్, మైఖెల్ వడ్డీరేట్లను అలాగే ఉంచాలన్నారు. దేశ వృద్ధిరేటు బాగుండటంతో వడ్డీరేట్లను ఇకనైనా తగ్గించాలన్న అభిప్రాయాలొస్తున్నాయి. నిరుడు ఫిబ్రవరిలో రెపోరేటును 6.50 శాతానికి పెంచిన విషయం తెలిసిందే.

### ఈసారి జీడీపీ 7.2%!

ఈ ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను దేశ జీడీపీ అంచనాను తాజా ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ 7.2 శాతానికి పెంచింది. ఇంతకుముందు ఇది 7 శాతంగానే ఉన్నది. గ్రామీణ ప్రాంతాల్లో పుంజుకున్న డిమాండ్, మెరుగైన వ్యక్తిగత వ్యయ సామర్థ్యం దృష్ట్యానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టం చేసింది. త్రైమాసికాలవారీగా ఏప్రిల్-జూన్‌లో 7.3 శాతం, జూలై-సెప్టెంబర్‌లో 7.2 శాతం, అక్టోబర్-డిసెంబర్‌లో 7.3 శాతం, జనవరి-మార్చిలో 7.2 శాతం గా వృద్ధిరేటు నమోదు కాగలదని ఈ సందర్భంగా ఆర్బీఐ తెలిపింది. కాగా, సేవా రంగం ఉత్సాహకరంగా ఉన్నదని, వ్యవసాయ రంగం కూడా ఆశాజనకంగానే కనిపిస్తున్నదని, అందుకే గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతున్నదని పేర్కొన్నది. ఈసారి సాధారణం కన్నా ఎక్కువ వర్షపాతం నమోదు కాగలదన్న వాతావరణ శాఖ అంచనాల మధ్య ఈ ఖరీఫ్ సీజన్‌లో పంటల దిగుబడులు పెరుగవచ్చన్న ఆశాభావాన్ని ఆర్బీఐ వ్యక్తం చేసింది.

### యూపీఐ లైట్‌లో ఆటో లోడ్

చిన్న మొత్తాల్లో జరిగే డిజిటల్ పేమెంట్స్‌ను ప్రోత్సహించడంలో భాగంగా ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకున్నది. వినియోగదారులు తమ యూపీఐ లైట్ వ్యాలెట్లలో ఆటోమేటిగ్గా నగదును నింపుకొనేందుకు అనుమతినిచ్చింది. ఈ క్రమంలోనే ఈ-మ్యాండేట్ ఫ్రేమ్‌వర్క్ పరిధిలోకి యూపీఐ లైట్‌ను తీసుకొచ్చింది. యూపీఐ సరళతర వెర్షనే ఈ యూపీఐ లైట్. దీని ద్వారా చేసే చెల్లింపులకు ఎలాంటి పిన్ అవసరం లేదు. ఇందులో ఒకసారి రూ.2,000 వరకే లోడ్ చేసుకోవచ్చు. ప్రస్తుతం యూపీఐ లైట్ లావాదేవీలకు రోజువారీ పరిమితి రూ.2,000. అలాగే ఒకసారి చేసే గరిష్ఠ చెల్లింపు రూ.500. ఈ నేపథ్యంలోనే ఈ వ్యాలెట్‌లో నిర్ణీత నగదు మొత్తాలు తగ్గితే దానంతటదే దీనికి లింకైన మెయిన్ బ్యాంక్ అకౌంట్ నుంచి ఆ మేరకు నగదును మళ్లీ తీసుకునేలా ఆర్బీఐ అనుమతులిచ్చింది. ఇక ఫాస్టాగ్, ఎన్‌సీఎంసీ తదితర రికరింగ్ పేమెంట్ లావాదేవీలకూ ఇదే పద్ధతిని ఆర్బీఐ ప్రతిపాదించింది. ట్రావెల్/మొబిలిటీ సంబంధిత చెల్లింపులకు తమ ఈ నిర్ణయం మరింత సౌకర్యవంతంగా ఉంటుందని ఆర్బీఐ అభిప్రాయపడింది.

### 'ద్రవ్యోల్బణం 4 శాతానికి దిగొస్తేనే వడ్డీరేట్ల కోతలుంటాయ్'

ప్రధాన ద్రవ్యోల్బణం 4 శాతం లేదా అంతకంటే కిందికి దిగొస్తేనే వడ్డీరేట్లను తగ్గించేందుకు వీలుంటుందని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తేల్చి చెప్పారు. ఈ క్రమంలోనే సెంట్రల్ బ్యాంక్ నిర్ణయాలు ద్రవ్యోల్బణ లక్ష్యాలకు లోబడే కొనసాగుతాయని మరోమారు ఆయన స్పష్టం చేశారు. ఆర్బీఐ ద్రవ్యసమీక్ష అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ ద్రవ్యోల్బణం తగ్గుతున్నట్టే తగ్గి మళ్లీ పెరుగుతుండటం ఒకింత ఆందోళనకరమేనన్నారు. అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లను తగ్గించినా.. ఇక్కడ ద్రవ్యోల్బణం అదుపులోకి రాకపోతే వడ్డీరేట్ల కోతలకు ఆస్కారం ఉండకపోవచ్చన్నారు. కాగా, ఆన్‌లైన్ పేమెంట్ లావాదేవీల్లో అవాంతరాలు.. బ్యాంకింగ్ వ్యవస్థలోని సమస్యల వల్లేనని, అంతేగానీ యూపీఐ లేదా ఎన్‌పీసీఐ వల్ల కాదని గవర్నర్ దాస్ ఈ సందర్భంగా చెప్పారు. ఇక దేశంలో బంగారం నిల్వలు పెరుగుతున్నా.. ఇంకా పుత్తడి నిల్వకు కావాల్సినంత చోటుందని, అందుకే ఇంగ్లండ్‌లో పెట్టిన 100 మెట్రిక్ టన్నుల పసిడిని ఇటీవల భారత్‌కు తీసుకొచ్చామని దాస్ తెలిపారు. అంతేతప్ప దీని వెనుక మరో కారణమేమీ లేదని తెలియజేశారు.

# కమల్ అంతటి నటుడిని చూడలేదు


## భారతీయుడు ప్రీ ఈవెంట్‌లో బ్రహ్మానందం



'భారతీయుడు 2' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొనడం తన అదృష్టమని నటుడు బ్రహ్మానందం అన్నారు. కమల్ హసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన 'భారతీయుడు 2' జులై 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈసందర్భంగా తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందం మాట్లాడుతూ కమల్ హాసన్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుందన్నారు. కమల్ హాసన్ వయసు ఎంతో నాకు తెలీదు. నేను చదువుకునే రోజుల నుంచి ఆయన్ని చూస్తూనే ఉన్నా. 'సాగర సగమం' చాలాసార్లు చూశాను. అందులో ఆయన నటించిన విధానం చూస్తే ఆశ్చర్యమేసింది. కమల్ హాసన్ శరీరంలోని ప్రతిభాగం పరిధిమేరకు నటిస్తుంది. అలా చేయగల ఏకైక నటుడు ప్రపంచంలో కమల్ హాసన్ మాత్రమే. ఆయన గొప్ప నటుడని ప్రతిఒక్కరూ అని తీరాలి. ఇండస్ట్రీలో ఉన్న నటులంతా కమల్‌హాసన్ చేసిన పాత్రల్లాంటివి ఒక్కసారైనా చేస్తే బాగుండు అనుకుంటారు. ఆయన మేకప్ వేసుకోవడం కోసం ఒక్కోసారి 7గంటల సమయం తీసుకుంటారు. తన జీవితాన్ని ఇండస్ట్రీకి అంతలా అంకితమిచ్చారు. ఎప్పుడూ మేకప్, యాక్టింగ్ ఈ రెండింటి గురించే ఆలోచిస్తారు. ఆయన చేయని పాత్రలు లేవు. ప్రతి పాత్రకు జీవం పోస్తారు. ముఖ్యంగా 'భారతీయుడు'లో ఆయన నటన అద్భుతం. భారతీయ సినీపరిశ్రమలో శంకర్ లాంటి ప్రతిభ ఉన్న దర్శకులు చాలా తక్కువ మంది ఉంటారు. ఈ చిత్రబృందంలోని వారితో నేను గతంలోనూ పని చేశానని చెప్పడానికి ఎంతో సంతోషంగా ఉంది. కానీ, కమల్ హాసన్‌తో కూడా కలిసి పనిచేశాను అని చెప్పడానికి గర్వంగా ఉంది. ఆయన సినిమాలో మనం చేశాం అని కొన్ని దశాబ్దాల తర్వాత కూడా గుర్తుతెచ్చుకొని ఆనందిస్తాం అంటూ ప్రశంసలు కురిపించారు. తాను కాలేజీలో చదువుకొనే సమయంలో మిమిక్రీ చేసినట్లు బ్రహ్మానందం తెలిపారు. అందరూ ఎన్టీఆర్, ఏఎన్ఆర్‌లను ఇమిటేట్ చేస్తే తాను మాత్రం కమల్ హాసన్ వాయిస్‌ని మిమిక్రీ చేసేవాడినన్నారు. ఇటీవల శ్రుతిహాసన్ ఎదుట మిమిక్రీ చేస్తే 'నాన్నలానే మాట్లాడారు' అని చెప్పడంతో తనలో ఇంకా కాన్ఫిడెన్స్ పెరిగిందని తెలిపారు. స్టేజ్‌పై కమల్ హాసన్‌లా మాట్లాడి ఈ హాస్యబ్రహ్మ అందరినీ అలరించారు.

# కల్కి రికార్డు కలెక్షన్లు

## 900 కోట్లు దాటిన వసూళ్లు




ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ' బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టిస్తూ కాసుల వర్షాన్ని కురిపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 11 రోజుల్లో ఈ మూవీ రూ.900 కోట్లకు (గ్రాస్) పైగా వసూలు చేసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఇప్పుడు మరో అరుదైన మైలురాయికి చేరువలో ఉంది. ఇదే హవా కొనసాగితే ఒకట్రెండు రోజుల్లో రూ.1000 కోట్ల మార్కును అందుకోవడం ఇక లాంఛనమే. అప్పుడు ఈ ఘనత సాధించిన ఏడో భారతీయ చిత్రంగా 'కల్కి' నిలుస్తుంది. మరోవైపు హిందీ ప్రేక్షకులు 'కల్కి' మూవీకి ఫిదా అవుతున్నారు. ప్రభాస్, అమితాబ్ యాక్షన్ సీక్వెన్స్, నాగ్ అశ్విన్ టేకింగ్, విజువల్ ఎఫెక్ట్స్ తదితర సన్నివేశాలు అక్కడి వారిని విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ క్రమంలో బాలీవుడ్‌లో రూ.200 కోట్లు (గ్రాస్) వసూలు చేసిన మూవీగా 'కల్కి' నిలిచింది. 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' తర్వాత హిందీలో రూ.200 కోట్లు వసూలు చేసిన మూవీ ఇదే కావడం గమనార్హం. ఇక ప్రభాస్ సినిమాల పరంగా చూస్తే ఇదే రెండో అత్యధిక గ్రాస్ వసూళ్లు సాధించిన చిత్రం. ఇక నార్త్ అమెరికాలో ఇప్పటివరకూ ఏ దక్షిణాది చిత్రమూ సాధించని అరుదైన ఫీట్‌ను కల్కి సొంతం చేసుకుంది. ఇప్పటివరకూ 16 మిలియన్ డాలర్లు వసూలు చేసినట్లు ట్రేడింగ్ వర్గాలు అంచనా వేశాయి. అంతేకాదు, బుక్ మై షోలో కోటికి పైగా టికెట్ల విక్రయమైన చిత్రంగానూ రికార్డు సృష్టించింది. అలాగే, హైదరాబాద్‌లోని ఎంబిఎం సినిమాస్‌లో అతి తక్కువ సమయంలో రూ.3కోట్లు కలెక్ట్ చేసిన చిత్రంగా కల్కి నిలిచింది.

# షణ్ముఖలో పవర్‌ఫుల్ రోల్‌లో ఆది సాయికుమార్



వైవిధ్యమైన చిత్రాలను, విభిన్నమైన కథలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తుంటారు. ఆ కోవలోనే రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ చిత్రం షణ్ముఖ. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్ ఈ పోస్టర్ అందరిలోనూ ఆసక్తిని రేపుతుంది. ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా ఆది నటిస్తున్న విషయం తెలిసిందే. పోలీస్‌డ్రెస్‌తో ఆది పవర్‌ఫుల్‌గా కనిపిస్తుండగా, ఆయన వెనకాల షణ్ముఖ సుబ్రహ్మణ స్వామి కనిపించడం, పోస్టర్ చూసిన అందరిలోనూ పాజిటివ్ వైబ్ కనిపిస్తుంది. ఈ సందర్భంగా దర్శకుడు మట్లాడుతూ ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ ఇది. విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. డివోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రతి పాత్ర హైలైట్‌గా వుంటుంది. అన్ని భాషల్లో ఒకేసారి విడుదల చేయడానికి ఎ÷–లాన్ చేస్తున్నాం. కేజీఎఫ్, సలార్ చిత్రాలకు తన సంగీతంతో ప్రాణం పోసిన రవి బసూర్ ఈ చిత్రానికి స్టనింగ్ మ్యూజిక్‌ను అందిస్తున్నారు. ప్రస్తుతం అత్యున్నత సాంకేతిక నిపుణులతో నిర్మాణనంతర పనులు మొదలుకానున్నాయి. విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఓ వండర్‌ఫుల్ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకరావడానికి ప్రయత్నిస్తున్నాం. తప్పకుండా ఈ చిత్రం ఆది కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోతుంది అన్నారు.

# నన్ను దోషిగా పరిగణించడం తగదు

## మా కు లేఖ రాసిన నటిహేమ

తనను మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) నుంచి తొలగించడం అన్యాయమని నటి హేమ అన్నారు. తిరిగి సభ్యత్వం కల్పించాలని కోరారు. ఇటీవల బెంగళూరు రేవ్ పార్టీ కేసులో పోలీసులు ఆమెను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో అసోసియేషన్ నుంచి హేమను సస్పెండ్ చేసినట్లు 'మా' ప్రకటించింది. ఈ అంశంపై తాజాగా ఆమె బహిరంగ లేఖ రాశారు. దాన్ని మా అధ్యక్షుడు మంచు విష్ణుకు అందజేశారు. తాను నిర్దోషినని పేర్కొన్నారు.



'మీడియా నాపై అనేక నిరాధారమైన ఆరోపణలు చేసిన నేపథ్యంలో దేశంలోనే అత్యున్నత ప్రమాణాలు కలిగిన ల్యాబ్‌లో నేను పరీక్షలు చేయించుకున్నా. వాటిలో నేను డ్రగ్స్ తీసుకోలేదని స్పష్టమైంది. త్వరలోనే పోలీసులు చేసిన పరీక్షల్లోనూ ఇవే రిజల్ట్స్ వస్తాయని నాకు నమ్మకం ఉంది. ఈలోపే నన్ను దోషిగా భావించి 'మా' సభ్యత్వం రద్దు చేయడం సరైంది కాదని భావిస్తున్నా. గత కొన్ని రోజులుగా నాపై జరుగుతోన్న ప్రచారం వల్ల నేను తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నా. ఈ పరిస్థితుల్లో నాకు 'మా' అండగా ఉండాలని కోరుకుంటున్నా. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నా. ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకున్నా. ఇలాంటి ప్రచారం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటి నుంచి నన్ను రక్షించాల్సిన బాధ్యత 'మా'పై ఉంది. ఈ విషయాన్ని గమనించి నాపై సస్పెన్షన్ ఎత్తివేస్తారని ఆశిస్తున్నా' అని ఆ లేఖలో పేర్కొన్నారు.

# మంచుమనోజ్ కుమార్తెకు నామకరణం

## దేవసేన శోభా ఎంఎం అని పేరు



మంచు మనోజ్ దంపతులు వారి కుమార్తెకు పేరు పెట్టారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా తెలియజేశారు. ఏప్రిల్‌లో వీరికి పండంటి ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసిందే. ఈ పాపను తామంతా ముద్దుగా 'ఎంఎం పులి' అని పిలుచుకుంటున్నట్లు గతంలో మంచు లక్ష్మి చెప్పారు. తాజాగా ఆ పాపకు బారసాల చేశారు. ఈ ఫొటోలను మనోజ్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. కుమార్తెకు 'దేవసేన శోభా ఎంఎం' అని పేరు పెట్టినట్లు మనోజ్ తెలిపారు. 'శివుడి దయతో, మీ అందరి ప్రేమతో మా పాపకు ఈ పేరు పెట్టాం. మీ దీవెనలు కావాలి. శివ భక్తుడిగా.. సుబ్రహ్మణ్యస్వామి భార్య పేరు వచ్చేలా 'దేవసేన' అని పెట్టాం. మా అత్తగారు శోభా నాగిరెడ్డి పేరు వచ్చేలా 'శోభా' అని యాడ్ చేశాం' అని పేర్కొన్నారు. ఈసందర్భంగా మంచు లక్ష్మికి మనోజ్ ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. మొదటినుంచి ఆమె ఎంతో సపోర్ట్‌గా నిలిచిందన్నారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలను ఆయన అభిమానులతో పంచుకోగా అవి వైరల్ అయ్యాయి. అందులో మోహన్‌బాబు దంపతులతో పాటు మౌనిక రెడ్డి కుటుంబసభ్యులు ఉన్నారు. ఈ పోస్ట్‌కు పలువురు నెటిజన్లు స్పందిస్తూ అభినందనలు చెబుతున్నారు. ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో గతేడాది మనోజ్ – మౌనికలు వివాహం చేసుకున్నారు. కొన్నాళ్లుగా నటనకు దూరంగా ఉన్న ఈ హీరో ప్రస్తుతం 'వాట్ ది ఫిష్'తో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. వరుణ్ కోరుకొండ దర్శకత్వంలో ఇది తెరకెక్కుతోంది. నిహారిక కీలకపాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.

# సరిపోదా శనివారం.. మల్లాది నవలకు కాపీయా?



నాని కథానాయకుడిగా, వివేక్ ఆత్రేయ దర్శకుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'సరోపోదా శనివారం'. డివివి దానయ్య ఈ సినిమాకి నిర్మాత. ఈ సినిమా వచ్చే నెల ఆగస్టులో విడుదలవుతోంది. ఈ సినిమా నుండి ఇప్పటికే నాని మొదటి లుక్, అలాగే ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తున్న ప్రియాంక మోహన్ లుక్ కూడా విడుదల చేశారు. నాని ఈ సినిమాలో శనివారం నాడు మాత్రమే ఏదైనా చేస్తాడు అనేట్టుగా ఈ సినిమా టైటిల్ చూస్తేనే అర్థం అవుతోంది. అలాగే ప్రియాంక మోహం చారులత అనే పోలీసు పాత్రలో కనబడుతుంది అని విడుదల చేసిన ఆమె లుక్ బట్టి అర్థం అవుతోంది. ఇంతకీ ఈ సినిమా దర్శకుడు వివేక్ ఆత్రేయ ఒరిజినల్ కథనే తీస్తున్నాడా, లేదా ఎక్కడైనా ఏదైనా నవలని స్ఫూర్తిగా తీసుకున్నాడా అని నవలా సాహిత్యం చదివే వాళ్లలో ఒక చర్చ నడుస్తోంది. ఎందుకంటే ప్రముఖ నవలా రచయిత మల్లాది వెంకట కృష్ణ మూర్తి రచించిన 'శనివారం నాది' అనే నవల అప్పట్లో సంచలం రేపిన సంగతి తెలిసిందే. అదీ కాకుండా మల్లాది వెంకట కృష్ణమూర్తి రాసిన చాలా నవలలు సినిమాలుగా వచ్చిన సంగతి అందరికీ తెలిసిన విషయమే. ఇప్పుడు 'సరిపోదా శనివారం' కూడా మల్లాది 'శనివారం నాది' అనే నవల నుండి స్ఫూర్తిగా తీసుకున్నారా? అనే ఒక వాదం వినబడుతోంది. అయితే నవలలో కూడా కథానాయకుడు శనివారం అవగానే ఏదో ఒక సంఘటనకి పాల్పడుతూ ఉంటాడు. అందులో కథానాయకుడుకి కొంచెం నెగటివ్ షేడ్స్ ఉంటాయి. అలాగే నవలలో ఒక లేడీ పోలీసు పాత్ర మంగళ చాలా కీలకమైన పాత్ర వుంది. మరి ఇప్పుడు ఈ సినిమాలో కూడా ప్రియాంక మోహన్ పోలీసు పాత్ర చారులతగా చూపించడం చూస్తుంటే, దర్శకుడు మల్లాది నవలని ఏమైనా స్ఫూర్తిగా తీసుకున్నాడా అని అనిపిస్తోంది. అయితే ఇంతకుముందు నాని నటించిన 'హాయ్ నాన్న' సినిమా కూడా ఇలాగే ఒరిజినల్ కథ అన్నారు. కానీ తీరా చూస్తే అది ఇంతకు ముందు శోభన్ బాబు, మంజుల నటించిన 'మంచి మనుషులు' సినిమాకి కాపీ. అప్పట్లో 'ఆ గలే లగ్ జా' అనే హిందీ సినిమాకి రీమేక్ గా 'మంచి మనుషులు' సినిమా తీస్తే నాని నటించిన 'హాయ్ నాన్న' ఈ రెండు సినిమాలకి ఫ్రీ మేక్ గా తీశారని విమర్శలు వచ్చాయి. ఇప్పుడు 'సరిపోదా శనివారం' కూడా మల్లాది నవలని స్ఫూర్తిగా తీసుకొని చేశారా, లేదా ఏదైనా వేరే సినిమాకి తీసుకొని చేశారా అన్నది, దర్శక నిర్మాతలకి తెలియాలి, లేదా సినిమా విడుదలైన తరువాత తెలుస్తుంది.

# మీ విజన్‌కు ధన్యవాదాలు..

## పార్ట్ 2 కోసం వెయిటింగ్.. ప్రభాస్ కల్కి 2898 ఏడీపై మృణాళ్ ఠాకూర్



గ్లోబల్ స్టార్ ప్రభాస్ తోపాటు స్టార్ యాక్టర్లు మెరిసిన సైన్స్ ఫిక్షన్ జోనర్ ప్రాజెక్ట్ కల్కి 2898 ఏడీ నాగ్ అశ్విన్ డైరెక్ట్ చేశాడు. జూన్ 27 (గురువారం) ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం ఫస్ట్ డే నుంచి కలెక్షన్ల విషయంలో టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఇప్పటికే ఈ సినిమాపై మూవీ లవర్స్‌తోపాటు సెలబ్రిటీలు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలో వన్ ఆఫ్ ది కీ రోల్ పోషించిన మృణాళ్ ఠాకూర్ సినిమాపై తన స్పందనను షేర్ చేసుకుంది. కల్కి 2898 ఏడీ విజువల్స్ మైండ్ బ్లోయింగ్‌గా ఉన్నాయి. టీం అంతా అద్భుతంగా పనిచేశారు. నటీనటులు, సంగీతం, వీఎఫ్ఎక్స్, కాస్ట్యూమ్స్.. ఇలా ప్రతీ ఒక్కటి అద్భుతంగా కుదిరాయి. నాగ్ అశ్విన్ ఈ మాస్టర్ పీస్‌ను అందించిన మీ విజన్‌కు ధన్యవాదాలు. అమితాబ్ బచ్చన్ సార్ మీనే నిజంగా షాహెన్‌షా. అశ్వత్థామగా మీ పాత్ర అసాధారణమైనది. మీరు ప్రతీ సన్నివేశంలో కమాండ్ చేసిన విధానం నన్ను ఇంకా అబ్బురపరుస్తూనే ఉంది. కమల్ హాసన్ సార్ మీ యాక్టింగ్ నమ్మశక్యం కాని విధంగా ఉంది. పార్ట్ 2 కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని ట్వీట్ చేసింది. ఇప్పుడీ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. లెజెండరీ యాక్టర్లు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్,రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర కీలక పాత్రలు పోషించారు.